గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ రాజా ఇలాంగో

క్రిమినల్ అప్పీలు నెం.709/2016

తీర్పు:

**1.** సి.సి.నెంబరు.400/2006లో తేది.20-10-2006,II అదనపు మునిసిపల్ మేజిస్ట్రేట్, తెనాలి జారీ చేసిన తీర్పుకు రాష్ట్రం ప్రస్తుతము అప్పీలును చేసినది.

**2.** ప్రాసిక్యూషన్ కేసు క్రింది విధంగా ఉంది:

22-06-2006న పి.డబ్ల్యు-1 సుమారు 5.00గంటలు సాయంత్రము తన అటెండరు, షేక నాగుల్ మీరా తోపాటు, తనిఖీ నిమిత్తము గుంటూరు జిల్లా, తెనాలి మండలంలోని సంగం జాగర్లమూడి గ్రామం ప్లాట్ నెం.3-10, లో ఉన్న శ్రీలక్ష్మి నరసింహ నిలయంలో ఉన్న సిడ్నీ ఏక్వా సిస్టమ్స్ వెళ్లెను.తనిఖీ సందర్భములో, సంస్థ యజమానియైన వాకా శివనాగ ప్రసాద్-ఎ2 హాజరు కాలేదు. అతని సోదరుడు వాకా శివ నాగ ప్రసాద్-ఎ 1 హాజరయ్యెను మరియు అతను వ్యాపారమును నడుపుచుండెను. పిడబ్ల్యు-1 తన గుర్తింపును మరియు తన రాక ఉద్దేశ్యమును వెల్లడించెను.పిడబ్ల్యు-1 పేర్కొన్న ప్రదేశమును తనిఖీ చేసెను మరియు 250 మి. లీ సామర్థ్యము గల పన్నెండు వేల చిన్న సంచులు, ఇరువది లీటర్ల సామర్థ్యము గల 215 ప్లాస్టిక్ డబ్బాలు మరియు పన్నెండు లీటర్ల సామర్థ్యము గల 215 ప్లాస్టిక్ డబ్బాలు, సీలు వేసిన స్థితిలో కనుగొనెను.దర్యాప్తు మీదట, మానవులు వినియోగము కొరకు అమ్మకమునకు సరకు

సిద్ధముగా ఉన్నదని, ఎ–1 వెల్లడించెను.

బి.ఐ.ఎస్. ధృవీకరణ కొరకు ఎ–1 ను పిడబ్ల్యు–1 ప్రశ్నించెను.కానీ, సంస్థ బి.ఐ.ఎస్. ధృవీకరణ మరియు ఎపి.పి.ఎఫ్.ఎ లైసెన్సు కూడా తీసుకొనబడలేదని ఆయన వెల్లడించెను.

అందువలన, నిందితుడు నిబంధనలను అతిక్రమించెను, మరియు పి.ఎఫ్. ఏ చట్టం సెక్షన్ 16(1) (ఎ) (ii) క్రింద వారు శిక్షార్హులు.

3. దీనిని విచారింపదగినదిగా వివేకవంతుడైన మేజిస్ట్రేటు, నిందితుని సి.ఆర్.పి.సి. సెక్షన్ 251 క్రింద వారిపై చేయబడిన ఆరోపణలపై పరిశీలించెను, వారు నేరాన్ని అంగీకరించలేదు మరియు విచారణకు కోరుకున్నారు.

4. విచారణ సందర్భంలో, పిడబ్ల్యు 1 మరియు 2లు పరీక్షించబడినారు. ప్రభుత్వము తరపున ఎక్స్.పి–1 నుండి పి–6లు గుర్తింపబడినవిముద్దాయి తరపున ఎటువంటి మౌఖిక మరియు లిఖిత పూర్వక సాక్ష్యాధారములు రుజువు కాలేదు.

5. మౌఖిక మరియు సాక్ష్య పత్రములను మదింపు మీదట విచారణ కోర్టు నిందితులు 1 మరియు 2లు పి.ఎఫ్.ఎ.చట్టం సెక్షన్లు 16(1)(ఎ)(ii) క్రింద నేరమునకు అపరాధులు కాదని, నిర్ధోషులని తేల్చినది. దీన్ని సవాలు చేస్తూ రాష్ట్రం ప్రస్తుత అప్పీలు దాఖలు చేసింది.

6. ప్రాసిక్యూషన్ వారు కేసును నిరూపించినారనియు మరియు వివేకవంతుడైన మేజిస్ట్రేట్, సరియైన సమగ్ర దృష్టితో సాక్ష్యమును మదింపు చేయలేదని వివేకవంతుడైన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నివేదించెను.

7. విచారణ కోర్టు తీర్పులో ఎటువంటి జోక్యమునకు అగత్యము లేదని, ప్రతివాదుల తరపున హాజరైన విద్యావంతుడైన న్యాయవాది నివేదించెను.

8. బి.ఐ.ఎస్. ధ్రువపత్రము మరియు ఎ.పి.పి.ఎఫ్.ఎ. లైసెన్సు పొందకుండానే ఎ1 మరియు ఎ2లు త్రాగు నీరు కేంద్రాన్ని నడుపుతున్నట్లుగా ప్రాసిక్యూషన్ యొక్క కేసు. కేంద్రములోని నీటి డబ్బాలు మరియు ప్యాకెట్లు అమ్మకానికే ఉన్నాయని చూపించి సమాధానపర్చగల సాక్ష్యము రికార్డులో లేదని ప్రాసిక్యూషన్ వారి కేసు. పిడబ్ల్యు 1 యొక్క సాక్ష్యం స్థిరంగా మరియు ధృవీకరించేది కాదు.అన్ని సహేతుకమైన సందేహాలకు మించి నిందితుల అపరాధాన్ని నిర్ధారించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైంది.

9. కేసులోని వాస్తవములు మరియు పరిస్థితులును మరియు అప్పీలుకు వచ్చిన తీర్పులో నమోదైన కారణములు పరిగణించుచూ, విచారణ కోర్టు యొక్క తీర్పు చట్ట ప్రకారమే ఉందని ఈ కోర్టు అభిప్రాయము మరియు దానిలో జోక్యము చేసుకొన వసరము లేదు.

10. తదనుసారంగా, క్రిమినల్ అప్పీలు కొట్టివేయబడినది. పర్యవసానముగా, వివిధ పిటిషన్లు ఏమైనా పెండింగ్‌లో ఉంటే, వాటిని కూడా కొట్టివేయబడును.

__________________

రాజా ఇలాంగో, న్యాయమూర్తి

తేది.02-08-2016.